బాల విజ్ఞానం:

4. ధ్వని: దాని ప్రసారమూ, నిలవా

"స్పూతోటు దూరం" అనే మాట అందరూ వినే ఉంటారు. గట్టిగా కేకవేస్తే వినిపించే దూరానికి పరిమితి ఉన్నది. ఒక దూరం దాటి ధ్వని వినపడదు; ధ్వనిని ప్రసారంచేసే గాలే ధ్వని తరంగాలను బలహీనపరచి చెరిపేస్తుంది. ధ్వని గంటకు 720 మైళ్ళు ప్రయాణం చేస్తుంది గనక మద్రాసులో పెద్ద ధ్వని చేస్తే మరో 20 నిమిషాల అనంతరం విజయవాడలో వినిపించవచ్చు కాని వినపడదు. బాంబుల పేలుడులాటి పెద్ద ధ్వనులు సయితం కొంతదూరం దాటి వినపడవు.

దీనికి ఉదాహరణగా మనకందరికీ తెలిసిన ఉదాహరణ ఒకటి ఉన్నది. వానాకాలం ఆకాశాన మెరుపులు మెరిస్తే, మేఘాలు దూరాన్ని బట్టి కొంత సేపటికి మనకు ఉరుముచప్పుడు కూడా వినిపిస్తుంది. (మైలు దూరంలో ఉన్న మెరుపు తాలూకు ఉరుము 5 సెకండ్ల అనంతరం వినపడుతుంది.) కాని ఒక్కొక్కసారి, దూరాన దిబ్బండలంవద్ద గంటల తరబడి మెరుపులు కనిపిస్తాయి, కాని వాటి తాలూకు ఉరుములు మనకు వినిపించనే వినిపించవు; వాటిని గాలి అణిచివేస్తుంది.

అయితే మనం ట్రంక్ టెలిఫోనులో బొంబాయి, కలకత్తా, మద్రాసు నగరాలలో ఉండే వాళ్ళతో మాట్లాడగలుగుతున్నాం. అవసరమైతే దేశాంతరాలలో ఉండే వాళ్ళతో కూడా మాట్లాడవచ్చు. మన రేడియో సెట్లలో లండను, మ్యాస్కో, అమెరికాలోని వాషింగ్టన్ నగరాలలో వారు చేసే ప్రసంగాలు వినిపిస్తూనే ఉన్నాయి గద.

శబ్దాన్ని ఎంత దూరమైనా ప్రసారం చెయ్యటానికి గాను శబ్దశక్తిని మరొక రూపంలో మార్చి ప్రసారం చెయ్యాలి. టెలిఫోనులోనూ, రేడియోలోనూ అదే జరుగుతున్నది. మనం టెలిఫోన్‌లోకి మాట్లాడితే టెలిఫోన్ మన శబ్దతరంగాలను విద్యుత్తరంగాలుగా మార్చుతుంది. అవి లోహపు తీగలలో ఎంత దూరమైనా ప్రసారమవుతాయి. వాటిని వినే వాళ్ళ టెలిఫోను తిరిగి శబ్దతరంగాలుగా మారుస్తుంది.

రేడియోకు తీగలు కూడా అవసరం లేదు. ఎందుచేత నంటే రేడియో ప్రసారయంత్రం (ట్రాన్స్‌మిటర్) శబ్దాన్ని అతిదీర్ఘమైన రేడియో తరంగాలుగా మారుస్తుంది. అవి కాంతి తరంగాలలాగే వాహకం అవసరం లేకుండా అన్ని వైపులకూ కాంతి వేగంతో ప్రసారమౌతాయి. వాటిని రేడియో సెట్లు తిరిగి శబ్దతరంగాలుగా మారుస్తుంది. ఈ నాటి రేడియో ప్రసారం ఎంత బాగుంటుందంటే మనం ఎగిరినవాళ్ళు ప్రపంచంలో ఏ మూలనుంచి రేడియో ప్రసంగం చేసినా, వాళ్ళ గొంతులు మనం అనవాలు పట్టవచ్చు. ఇది మానవుడు విజ్ఞానం సహాయంతో ప్రకృతి శక్తులపైన సాధించిన ఘనవిజయాలలో ఒకటి.

ఇంతకన్నకూడా విచిత్రమైనది ధ్వనులను నిలవచెయ్యటం. ధ్వనిని తరంగాలుగా మారి మనకు వినిపిస్తాయి.

ఇటీవల ధ్వనిని మాగ్నెటిక్ టేప్‌పైన రికార్డు చేస్తున్నారు. టేప్ రికార్డర్లు అన్నిటిలోనూ ఇలాటి టేప్ ఉపయోగపడుతుంది. అచ్చగా ధ్వనులు మాత్రమే వినదలచినట్లయితే రికార్డు చేసిన టేప్‌తో మళ్ళీ ఆ ధ్వనులను ఎన్నిసార్లయినా వినవచ్చు. ఇందుకుగాను సినిమా ఫిల్ముగాని, కాంతి రేఖలుగాని అవసరంలేదు. రేడియో కార్యక్రమాలు ముందుగా రికార్డుచేసి ఉంచుకొనటానికి మాగ్నెటిక్ టేప్ చాలా అనుకూలంగా ఉంటుంది.

సినిమాలలోకూడా పాటలూ మాటలూ రికార్డు చెయ్యటానికి తాత్కాలికంగా మాగ్నెటిక్ టేప్ ఉపయోగిస్తారు. కాని వాటిని చివరకు మామూలు ఫిల్ముమీదికి మార్చి బొమ్మతో జతచేర్చకపోతే మనం బొమ్మతోబాటు ధ్వనులను వినలేం. కాని బొమ్మ ఉండే ఫిల్ముమీదనే ఒకఅంచున మాగ్నెటిక్ టేప్ ఉండేలాగా ఏర్పాటు చేయవచ్చు. ఇలాంటి ఫిల్ము మన దేశంలో ఉపయోగించటం లేదు.

ఇది వైజ్ఞానిక యుగం. ఈ యుగాన్ని గురించిన వాస్తవ వివరాలు అనేకరూపాల సమోదు అవుతున్నాయి. పత్రికలు దైనిక సంఘటనలు ప్రచురిస్తున్నాయి. ప్రపంచం ప్రతిమూలా ఫొటోగ్రాఫులరూపంలో రికార్డయి ఉన్నది. ధ్వనులనురికార్డుచేయటంకూడా ఇలాంటి కృషికిందకే వస్తుంది. వైజ్ఞానికయుగం ప్రారంభం కాకపూర్వంమానవుడిఅనుభూతులు నోటిమాటలద్వారా మాత్రమే ప్రచార మయేది. వాటిలోకి ఎన్నో కల్పనలూ, అలంకారాలూ దొర్లేవి. నాగరికత తన స్వరూపాన్ని స్పష్టంగా లిఖించుకొనేటందుకు విజ్ఞానాన్ని ఉపయోగించుకుంటున్నది. అందుచేత ఈ నాగరికతలో పాల్గొనే వారందరూ, దాన్ని ముందుకు తీసుకు పోగోరేవారందరూ శాస్త్రవిజ్ఞానాన్ని విధిగా సంపాదించాలి.

కథానిక

ఏకాకి

శ్రీ యం. గోపాలరెడ్డి

ప్రతాప్‌కు చాలా కాలం నుండి దేశాటన చేయాలనే కోర్కె వుంది. కానీ వృద్ధాప్యంలోవున్న తలిదండ్రులు అందుకు ఒప్పుకోలేదు. అతి కష్టం మీద తలిదండ్రుల్ని వొప్పించి ప్రతాప్ దేశాటనానికి బయలుదేరాడు. తన వెంట పన్నెండు మంది స్నేహితుల్ని వెంటబెట్టుకెళ్ళాడు. మూడాల్సిన రాజ్యాలన్నీ చూశారు. సముద్రయానం కూడా చెయ్యాలనుకున్నారు. ప్రతాప్ తన వెంటతెచ్చిన డబ్బులో కుంచి పడవొకటి కొని, దాన్నిండా ఆహార పదార్థాలు, ఆయుధాలూ, మొదలయిన సామాగ్రి నింపి, తన పన్నెండు మంది స్నేహితులతో పడవ ఎక్కాడు.

మహాసముద్రంలో పడవ నిశ్చలంగా పోసాగింది ప్రతాప్ మనసు ఆనందంగా వుంది. ఎల్లకాలం అలానే హాయిగా పడవలో ప్రయాణం చెస్తే బాగుండునే అనుకున్నాడు. స్నేహితులతో కబుర్లు చెప్పుకుంటూ, హాయిగా మూడురోజులు ప్రతాప్ ప్రయాణం చేశాడు.

నాలుగో నాటికల్లా ప్రతాప్ అరణ్యపురం అనే చిన్న ద్వీపం చేరుకున్నాడు. అరణ్యపురంలో వొంటికంటి రాక్షసులుంటారు. వారినే ఏకాక్షులంటారు. ఏకాక్షులు అనాగరికులు. వారికి వ్యవసాయం అంటే ఏమిటో తెలియదు. ఇళ్ళు కట్టుకోడం అంతకంటే తెలియదు. పెద్దపెద్ద కొండ గుహలే వారి నివాసస్థలాలు. వారికున్న గొర్రెలమందలను సముద్రతీరపు పచ్చిక బయళ్ళలో మేపుకుంటూ జీవిస్తారు.

సూర్యోదయానంతరం, ప్రతాప్, అతని స్నేహితులూ అరణ్యపురం చూసి ఆశ్చర్యపోయారు. సుందరమైన గొర్రెలు వారికి కన్పించాయి. కాని మనుషులెవ్వరూ కన్పించలేదు. ఆ ద్వీపంలో నివసించే మనుషు లెలువంటి వారో, ఆ ద్వీపం విశేషాలేమిటో తెలుసుకోవాలని ప్రతాప్‌కూ, అతని స్నేహితులకూ తుతూహలం కలిగింది.

పడవను చెట్లనాటున దాచిపెట్టి, పదముగ్గురూ ద్వీపంవైపు నడవసాగారు. కొంచెం దూరం నడవగానే ప్రతాప్‌కు ఒక విషయం జ్ఞప్తికొచ్చి త్వరత్వరగా తాము పడవను దాచిపెట్టిన చోటుకొచ్చి పడవలోంచి మూడు పెద్ద ద్రాక్షసారా సీసాలు తీసుకుని మళ్ళీ స్నేహితుల్ని కలుసుకున్నాడు.

"ఈ సారా ఎందుకు అనవసరంగా" అన్నాడు వొక స్నేహితుడు.

"నీకు తెలియదులే, యిది వుండాలి. ఈ సారాసీసాలు ఈ ద్వీపవాసులకు బహుమతిగా యిచ్చి వాళ్ళ వద్దనుంచి మనం, మనకు కావలసిన ఆహార పదార్థాలు తీసుకెళ్ళవచ్చు" అన్నాడు ప్రతాప్. ప్రతాప్ వుపాయం అందరికీ నచ్చింది.

అలా కొంచెం దూరం నడిచేప్పటికి వారికి ఒక కొండగుహ కనిపించింది. గుహకు కొంచెందూరంలోనే కంచె కనిపించింది. "ఇక్కడ ఎవరూ వున్నట్టు లేదే. పశువుల్ని తోలుకొని వీళ్ళు హొలాలకు వెళ్ళారల్లే వుంది. వీళ్ళు వచ్చేవరకూ మనం ఈ గుహలోనే వుందాం" అంటూ ప్రతాప్ గుహలోకి దారితీశాడు.

పట్టపగలే గుహలో కటికచీకటిగా వుంది. ప్రతాప్ తవుళ్ళాడుకుంటూ ఆ గుహంతా కెడికి చిన్నదీపం సంపాదించి వెలిగించాడు. దీపం వెలుగుకు అందరి కళ్ళూ ఒక్క క్షణంపాటు మూసుకుపోయాయి. పెద్ద పెద్ద పీపాల నిండా, పాలు, వెన్న వున్నాయి. ప్రతాప్ అతని స్నేహితులు కలిసి ఒక పాలపీపా లేవనెత్తడానికి ప్రయత్నించారు. కానీ సాధ్యపడలేదు.

"ప్రతాప్ మనం మాయకలిగినన్ని పాలూ, వెన్నా ఎత్తుకుపోదాం" అన్నాడొక మిత్రుడు.

"దొంగతనం చేయాల్సిన ఖర్మేం మనకు! యింటికను వచ్చేంతవరకూ యిక్కడే వుందాం" అన్నాడు ప్రతాప్.

సాయంత్రానికి, గొర్రెల మందలు తోలుకుని ఏకాక్షులంతా యిండ్లకు తిరిగివచ్చారు.

'కానోగో' కూడా తన గొర్రెల మందను తోలుకుని, తనగుహకు చేరుకున్నాడు. 'కానోగో' గొర్రెల మందను కంచెలోకి తోలాడు. అతడు అతి భయంకరాకారుడు. దాదాపు నలుగురు మనుషులంత లావు. కండలుతిరిగి బలిష్టమయిన నల్లటిశరీరం. మనుట వోకేవొక కన్ను. మోకాళ్ళ వరకూ బిగించికట్టిన ఎర్రటి పంచె. చూడడానికి భయంకరంగా వున్నాడు.

'కానోగో' గుహలో ప్రవేశించాడు. అతని ఆకారం చూడగానే గుహలోవున్న పదముగ్గురికీ గుండెల్లో పిడుగులు పడ్డాయి. కాళ్ళుచేతులు గజగజ వణకసాగాయి. భయంతో అంతా ఒకమూలకు నక్కారు. 'కానోగో' నెత్తిమీది కట్టెలమోపు ఒకమూల గిరవాటేసి, తన శరీరంమీది చెమట తుడుచుకున్నాడు. తరవాత గొర్రెల పాలు పీతికి, పది పీపాలలో పోశాడు. కట్టెలతో పెద్ద మంటచేసి ఒకసారి గుహ నలుమూలలా పరికించి చూశాడు.

"ఎవరు మీరు" ఒక్కసారే పదిపిడుగులు పడినంత ధ్వని కలిగించే స్వరంతో అన్నాడు. ప్రతాప్ స్నేహితులకు నోటమాట రాలేదు. ప్రతాప్ కొంచెంధైర్యంచేసి "మాది కోసలదేశం. దేశాటనచేస్తూ, చేస్తూ యిలా వచ్చాం" అన్నాడు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని.

"హ్హ హ్హ హ్హ! అలాగా. అయితే మీకేం భయంలేదులే" అంటూ వ్యంగ్యంగా గుహ ప్రతిధ్వనించేలా నవ్వాడు

'కానోగో' నవ్వేతీరును చూడగానే ప్రతాప్ భయపడ్డాడు. ఏదో కీడు మూడేట్టుందే అనుకున్నాడు. 'కానోగో' లేచి గుహద్వారం వద్దకెళ్ళి బన్ను పర్వతంలా వున్న రాతిని వాకిలికి అడ్డువేశాడు. వికృతంగా నవ్వుతూ, ప్రతాప్‌ను సమీపించి "భలే! భలే!" అంటూ యిద్దర్ని అందుకుని నేలకేసికొట్టాడు. దెబ్బకే యిద్దరూ మరణించారు. ముక్కలు ముక్కలుగా చేసి ఫలహారం చేశాడు. తర్వాత రెండు చేతులతో రెండు పాలపీపాలు అందుకుని గటగట త్రాగేశాడు. ప్రతాప్ కోపంతో తన శక్తి తీశాడు. 'కానోగో' పకపక నవ్వుతూ "భలే! భలే!" అంటూ, ప్రతాప్ చేతిలోని కత్తి అందుకుని కిట్టుపుల్లను విరిచినట్టు పుటుక్కున విరిచేశాడు.

ఒకసారి గత్తుగా ఒళ్ళు విరుచుకుని 'కానోగో' నిద్రకుపక్రమించాడు. కాసేపట్లోనే బలపాతం చప్పుళ్ళు గుర్రపెడుతూ నిద్రించాడు. ప్రతాప్, అతని స్నేహితులకు నిద్రపట్టలేదు.

తెల్లారగానే 'కానోగో' లేచాడు. లేవడంతోనే గొర్రెపాలు పీతికి, చిన్న పేపట్టు బేత్తో వెలికించి, దాన్ని ముఖంపుల్లగా వుపయోగించాడు.

తర్వాత యింకో యిద్దర్ని బండకేసి బాది, ఫలహారంచేసి తొమ్మిది పీపాల పాలు, రెండు పీపాల వెన్న తిని, భద్రంగా బండరాతిని గుహ ద్వారానికి అడ్డువేసి, గొర్రెల్ని తోలుకుంటూ వుషారుగా ఈల వేసుకుంటూ పచ్చిక బైళ్ళవైపు వెళ్ళాడు.

— కె. వి. లియంకారి

ప్రతాప్, అతని ఎనిమిదిమంది స్నేహితులు ఆలోచించసాగారు. రాక్షసుడి చేతిలోంచి యెలా తప్పించుకుపోవాలో వాళ్ళకు అర్థంగాలేదు.

"భలేపుపాయం" అంటూ ప్రతాప్ ఆనందంగా ఎగిరి గంతేస్తూ గుహమూలనున్న యినుపకడ్డీ అందుకున్నాడు.

"యిదెందుకూ" అన్నారు ఎనిమిదిమందీ.

"చూస్తారుగదా" అంటూ యినుపకడ్డీ నుండే గుంటలో పెట్టి "రాత్రికి అతడెప్పుడు నిద్రపోయేస్తుందు, ఎర్రగా కాలిన ఈ కడ్డీతో వాడి కింట్లో గ్రుచ్చుతాను. దాన్తో వాడి పని అయిపోతుంది" అన్నాడు ప్రతాప్.

సాయంత్రం 'కానోగో' గొర్రెల్ని తోలుకుని గుహకువచ్చాడు. ఈసారి గొర్రెలన్నింటినీ గుహలోకి తోలి, తనూ లోపలికొచ్చి మామూలుగా రాతిని అడ్డు వేశాడు.

పాలు పీతికి, పకపక నవ్వుతూ యిద్దర్ని అందుకుని "భలే భలే ఈ వెధవలిద్దరూ దున్నపోతుల్లావున్నారే" అంటూ బండకేసి బాది ముక్కలు ముక్కలు చేసి తినసాగాడు.

తన వెంట తెచ్చిన ద్రాక్షసారా సీసా ఒకటి తీసుకుని ప్రతాప్ 'కానోగో' నుండుకువచ్చి "ఇదుగో ఈ సీసాలో నీళ్ళు కొంచెం రుచి చూడండి" అంటూ సీసా అందించాడు. "హ్హ హ్హ తేరా యిలా" అంటూ సీసా అందుకుని గటగట త్రాగి "భలే భలే భేషుగా వుంది రా పిల్లాడా. తీసుకురా రా యింకా కొన్ని సీసాలు" అన్నాడు 'కానోగో'.

ప్రతాప్ యింకో సీసా అందించాడు. అదికూడా త్రాగేసి "భలేభలే బాగుంది యిదే కదురా అనృతమంటే. యింకా కావాలి. యింకా....." అన్నాడు కొంచెం తత్తుగా.

ప్రతాప్ మూడో సీసా అందించాడు. ఒక్కగుక్కతో త్రాగేసి "ఒరేయ్ పిల్లాడా నువ్వేరా అసలు మనిషంటే. ఒరేయ్ నీ శేరేంటిరా చెప్పరా బుల్లోడా. నీకు మంచి బహుమతి యిస్తాను" అన్నాడు 'కానోగో' పూర్తిగా మత్తుగా.

ప్రతాప్ రెండుక్షణాలు ఆలోచించి "నా పేరు 'దేవుడు', పరేగాని నాకేదో బహుమతి యిస్తానన్నావే ఏంటది" అన్నాడు.

"ఒరేయ్ దేవుడూ! నువు మంచోడివిరా. మిగతావాళ్ళందర్నీ తిన్న తరువాత నీ పని పడతాను. నీకు బ్రతికడానికి యింకా కొన్ని గంటల గడువిస్తున్నాను. అదే నేనిచ్చే బహుమతి. బాగాలేదూ" అంటూ పిచ్చిగానవ్వుతూ 'కానోగో' నృత్యం చేయసాగాడు. కాసేపు అలానే బీభత్సంచేసి క్రింద పడ్డాడు.. అలానే నిద్రపోయాడు. సరుయంకోసం కాచుకుని వున్న ప్రతాప్, మిగిలిన ఆతని ఆలిగుడు స్నేహితులూ, ఎర్రగా కాలుచున్న యినుపకడ్డీని బలంగా 'కానోగో' వొంటి కంటిలో గుచ్చారు.

"అమ్మో..... నాయనో..... చచ్చానోబాబో..." అంటూ గుహ మారుమ్రోగేలా కేకలువేయసాగాడు. ప్రతాప్, అతని స్నేహితులు భయంగా గోడకు అంటుకుపోయారు.

"ఒరేయ్ వెధవల్లార మీ పని పడతాను. అమ్మో కన్ను... నా కన్ను పోయింది... బాబో... ఒరేయ్ ఒక్కొక్కణ్ణి చితకబాదుతాను" అంటూ పట్లు పటపట కొరుకుతూ మనుషులకోసం చేతులతో తవిళ్ళాడసాగాడు.

"ఎక్కడ చచ్చారురా వెధవల్లారా, నన్ను ఇంతపని చేసింతరవాత మిగ్గుల్ని బ్రతికిస్తానా. అబ్బా! బాబోయ్ కన్ను రుదుతుంది. చచ్చిపోతున్నాను నాయనోయ్" అంటూ కేకలు వేయసాగాడు. చుట్టుప్రక్కల గుహల్లో వుండే ఏకాక్షులంతా 'కానోగో' కేకలు విని లేచారు. అర్ధరాత్రి వెధవ అరుపులూ వీడూను, బుద్ధిలేకపోతే సరి, అనుకుంటూ కొంతమంది ఏకాక్షులు 'కానోగో' గుహవద్ద కొచ్చారు.

"ఏంట్రా వెధవ నీ కిదేంరోగంరా. అర్ధరాత్రిపూట యిలా కలవరిస్తున్నావేం. ఎవడైనా నీ గొర్రెల్ని ఎత్తుకెళ్ళాడా" అంటూ ఒక ఏకాక్షి బయట్నుంచే అడిగాడు.

"చస్తున్నారా. దేవుడూ, వాడి మనుషులూ నన్ను చంపడానికి ప్రయత్నంచేస్తున్నారా. ఇలారండి. దేవుడు యిక్కడే వున్నాడు. పట్టుకోండి" అని గుహలోవున్న 'కానోగో' అన్నాడు.

బయటి ఏకాక్షులంతా పకపకానవ్వుకుంటూ "ఇదేంటి ఈ 'కానోగో' గాడికి పుండగా పుండగా మతిపోతుంది. దేవుడు వీడి గుహలో వుండడం యేమిటి? మనం పట్టుకోవడం ఏమిటి? పిచ్చివెధవ. పదండి పోదాం. కాసేపు వాడే అరిచి మెదలకుండా వుంటాడు. బంగారం లాంటి నిద్ర చెడగొట్టాడు." అనుకుంటూ అంతా వెళ్ళిపోయారు.

ఆ రాత్రంతా 'కానోగో' అలానే కేకలు పెట్టాడు. తెల్లారింది. గుహలోంచి పాటపోవడం ఏలా నబ్బా అని ప్రతాప్ తన మిత్రులతో కాసేపు ఆలోచించాడు.

"ద్వారానికున్న రాయి తొలగించి పారిపోతే" అన్నాడొక మిత్రుడు.

"అది మనబోటి పండుమంది వ్యక్తులు ప్రయత్నం చేసినాకదలదు" అన్నాడు ప్రతాప్.

ఆఖరుకు ప్రతాప్‌కు చక్కటి వుపాయంలాగా ప్రత్యక్షంచేసి చూపించేవాడు. కనికట్టూ హస్తలాఘవంద్వారా ఆయన దేవర పెట్టెవేషం పూర్తి అయ్యేది. ఈ వేషం గ్రామంలో సంచారం చేసేది కాదు. గ్రామంమధ్యన పెద్ద బజారులో రచ్చబండవద్ద జరిగేది. ఈ విధంగా వీరయ్యగారి ప్రదర్శనాలు భారీఎత్తున జరిగేవి. ఇక వారి ప్రదర్శనాల్లో చెప్పుకోదగింది భోగం మేళం.

(శేషం)

పగటివేషాలు

(5 వ పేజీ తరువాయి)

మిగతా వేషాలన్నిటికీ ప్రేక్షకులు మూగేవారు కాని ఈశక్తివేష ప్రదర్శనంజాడు గ్రామంలో వున్న అనేకమంది పొలాలకు వెళ్ళిపోయేవారు. ఇక గ్రామంలో కొద్దిమంది తలుపులన్నీ బిగించుకుని ఇళ్ళల్లో ఉండేవారు. వీరయ్యగారి శక్తివేషం సరిగా మధ్యాహ్నం 12 గంటలకు మండుటెండలో తప్పెట్ల వాయిద్యంతో బయలుదేరేది. వేషధారణ అతిభయంకరంగా వుండేది. కన్నులకు కోడి గ్రుడ్లూ, ముఖానికి నల్లరంగూ, పెద్ద పెద్ద కోరలూ, నల్లని దుస్తులూ, విరబోసినజుట్టూ, చేతిలో శూలం, నోటి నుంచి కారే రక్తంతో మహాభీభత్సంగా ఉండేది. ఆయనను ఖండిమీదఎక్కించేవారు. తప్పెట్ల వాద్యంతో వూరేగింపు సాగేది. ఈలోగా గ్రామంలోని వీధులన్నీ నిర్మానుష్యం. పిల్లల్ని ఎక్కర్నీ ఈ దృశ్యం చూడనిచ్చేవారు కాదు. పెద్దలుమాత్రం తలుపు కింతల్లోనుంచి చెల్లు సందుల్లోనుంచీ దూరంగావుండి దర్శించేవాళ్ళు. ఈ విధంగా అంతగయ్యేది ఆయనశక్తి వేషప్రదర్శనం. ప్రదర్శనాలన్నీ వరుసగా ఒకనెలరోజులు రోజుకొక పగటివేషం చొప్పున ప్రదర్శించిన తరువాత వీరయ్యగారు ఈశక్తి వేష ప్రదర్శనాన్ని భేతాళుడు వేషాన్ని, దేవరపెట్టె వేషాన్నీ ధరించేవారు వారి పాత్రల్లో ముఖ్యమైనపాత్ర:

భేతాళుడు

వీరయ్యగారే ఈ భేతాళుని పాత్ర ధరించేవారు. రెండు చేతులకు రెండు బలమైన త్రాళ్ళనుగట్టి వెనుక కొంతమంది లాగిపట్టేవారు. వీరయ్యగారు బుగ్గన కత్తిని పొడుచుకునేవారు. నోటి నుంచి రక్తం కొమ్ములమీదకారుతూవుండేది. ఒక్కలంగోటి మినహా మరేదుస్తులూ వుండేవికావు. తప్పెట వాయిద్యాల గమకంతో ఒక వీరసింహంలాగా వీధిలో నడిచేవారు.

దేవరపెట్టె

ఈప్రదర్శనానికి ప్రజలు విశేషంగా హాజరయ్యేవారు. ఈ ప్రదర్శనంలో మంత్ర తంత్రాలనూ, మ్యాజిక్‌లనూ చేసేవారు. వేపాకులదూసి తేళ్ళనూ, మండ్రగబ్బలనూ ప్రవేశపెట్టేవారు పొడియిసుకను నీళ్ళలో వేసి సురలాపోసి ఇసుకను తీసేవారు. తడిబట్టను ఆరబెట్టి అందులో జొన్నగింజలు జల్లితే పేలాలవలే పేగేవి. కొబ్బరికాయను నేలమీద పెడితేశాంతిదూరం దానంతటది నడిచి వెళ్లేది. ఒక రూపాయను పందరూపాయం తట్టింది. రెండుగొర్రెల్ని ఒకదాని ప్రక్కన యింకోదాన్ని నిలబెట్టి తవ స్నేహితుణ్ణి గొర్రెక్రింద త్రాటితో కట్టేశాడు.

'కానోగో' తవిళ్ళాడుకుంటూ గుహద్వారంవద్దకెళ్ళి బండరాయిని తొలగించాడు. వాకిలికి అడ్డుగా తను కూర్చుని ఒక్కొక్కగొర్రెనే వైభాగం చేత్తోపట్టి పోనివ్వసాగాడు. ఒకవేళ 'వాళ్ళు' గొర్రెలమీద కూర్చుని టప్పించుకు పోతారేమోనని 'కానోగో' వుద్దేశం. కానీ గొర్రెలక్రింద మనుషులు ఎందుకుండకూడదూ? అనే వూహ పాపం 'కానోగో'కు తట్టలేదు. అలానే ఆరుగురు 'కానోగో' కళ్ళు కప్పి బయటపడ్డారు. ఇక మిగిలింది ప్రతాప్. ఒకలావాటి గొర్రెమాత్రమే. గొర్రెక్రింద దాక్కుని ప్రతాప్‌కూడా బయటపడ్డాడు.

ప్రతాప్ త్వరత్వరగా తన స్నేహితుల్ని కట్టివేసిన త్రాళ్ళను తోసి వేశాడు. ప్రతాప్, అతని ఆరుగురు స్నేహితులు సముద్రతీరంవేపు పరుగెత్తసాగారు. కొంతిదూరం పరుగెత్తితరువాత "ఒరేయ్ గుడ్డివెధవ. నీకళ్ళుకప్పి మేం తప్పించుకుపోతున్నాం రా యిప్పుడేంచేస్తావో చెప్పుకో" అంటూ ప్రతాప్ బిగ్గరగా అరిచాడు. 'కానోగో' విన్నాడు. కోపంతో శరీర అవయవాలన్నీ కంపించాయి. పళ్ళు పటపట కొరుకుతూ "నన్నే వెర్రి వెంగళప్పను చేస్తారా! వస్తున్నాను. ఆగండిరా. ఒక్కొక్కణ్ణి నరికి పోగులు వేస్తాను" అంటూ పిచ్చిగా పరుగెత్తసాగాడు.

ప్రతాప్, అతని స్నేహితులు వాళ్ళ పడవద్దకొచ్చి, పడవను సముద్రంలో కొంతిదూరం నెట్టి, అంతాకూర్చుని తెడ్లు వేయసాగారు.

పడవ పోతున్న చప్పుడు కనిపెట్టి 'కానోగో' చేతికందిన పెద్దపెద్దరాళ్ళు, చెట్లు, కనీగా పడవవైపువిసరసాగాడు. అలలతాకిడీ, దానితోడు 'కానోగో' విసిరిన రాళ్ళధాటి సముద్రజలం అల్లల్లాడింది. ప్రతాప్ పడవ నీళ్ళలో అటూ యిటూ వూగిలాడసాగింది. త్వరత్వరగా పడవవడుపుకుంటూ ముందుకు పోసాగారు.

"ప్రతాప్ మొత్తానికి తెలివితేటల వల్ల మనమంతా తప్పించుకు రాగలిగాం లేనట్లయితే వాడి కడుపులో వుండేవాళ్ళం" అన్నాడు వొకమిత్రుడు.

"ఇందులో నా ఘనకార్యం ఏముంది. నామూలంగా అనవసరంగా అరుగురు స్నేహితులు చనిపోయారు.' అంటూ ప్రతాప్, సూర్యకిరణాల కాంతికి మిలమిల మెరసే సముద్రజలం వైపు నిశ్చలంగామాడసాగాడు. అతని కళ్ళలోంచి ముత్యాల్లాంటి రెండు కన్నీటి బిందువులు మహాసముద్రంలో పడ్డాయి.

(ఆంగ్లరచనకు స్వేచ్ఛానువాదం)

ఆదర్శ పాఠశాల

(4 వ పేజీ తరువాయి)

ఒరే శంకర్ లాల్! మీకు చెప్పినపద్యం చెప్పరా.

శంకర్: (పద్యం) ఎద్దు పైనెక్కి నగ్నని ఏడాది తెల్పినా
మాట తెలిసినడుచు నగ్నమెరిగి
మూర్ఖుడరయలేడు ముప్పదేండ్లకుసైన
విశ్వదాభిరామ వినురవేమ.

పోస్టుజవాను: టెలిగ్రాం సార్.

ఉపా: (కవరందుకొని సంతకము చేసి రశీదుయిచ్చి చదువుకొని) చూడమ్మా పార్వతీ! టెలిగ్రామిచ్చి సరిగా అయిదు గంటలు వ్యవధిలేకుండానే ట్రాన్స్‌ఫర్ ఆర్డరు...

పంతు: (నిట్టూరుపిడి) ఆ ఎంత అన్యాయం జరిగిందండి. లోకం పోకడ ఇంతే అన్యాయంగా ఉంటుందని కలలోగూడ వూహించలేదు.

ఉపా: నేను మొదట చెప్పలా, ఆయనకు ఎదురు లేదమ్మా. ఆలస్యం చేతనే ఇంతిత్వరగా ట్రాన్స్‌ఫర్ చేయించకలిగింది. రేపేవచ్చి జాయిన్ కావాలనిఉంది. "వేర్లపాడు" ఇక్కడకు పదునారు వీధిమైళ్ళుంటుంది. కొండల ప్రదేశం. ప్రయాణానికిసూడ సౌకర్యం ఉండదు...

పంతు: ఆఫీసర్లకి ఆగ్రహం వచ్చితే పట్టలేకు కామోసు.

ఉపా: సరే ఏది ఎలా జరగాలో అలా జరుగుతుంది. బాలలూ మీకు ఒక చిన్న విషయం చెప్తాను. నాకు "వేర్లపాడు" ట్రాన్స్‌ఫర్ ఆర్డరు వచ్చింది. నేను రేపే వెళ్ళి జాయిన్ కావలసియున్నది. కాని ముందు మీ భవిష్యత్తును గురించి ఆలోచించి జాగ్రత్తగ చదివి బావిభారత రాజ్యానికి వారసులు కావాలి. పదునారు పదిహేను సంవత్సరములనుండి మీ పాఠశాలలో పని చేస్తున్నాను. మీతో కలసిమెలసి పని చేశాను. ఈ నాటికి ఇన్‌స్పెక్టరుగారి ఆగ్రహం వల్ల మిమ్ములనందరిని విడిచి పెట్టి వెళ్ళవలసినందుకు, చాల విచారిస్తున్నాను. మీరు పెద్దవారైన తర్వాత ఏవుద్యోగములో నున్నా లంచగొండితనానికి స్వస్తిచెప్పి రామరాజ్యపాలన అనిపించేటట్లు ప్రవర్తించవలసిన శక్తి కలగుగాక! ఆయురారోగ్యము కలుగుగాక అని ఆశీర్వదిస్తున్నాను. ఇంతికన్నా మీకు నేనే ఏమీ చెప్పే స్థితిలో లేను. తల్లిలాంటి పంతులమ్మ మీకున్నది. మిమ్మల్ని అన్ని విధాలకనిపెట్టి చదువు చెపుతూవుంటుంది (పంతులమ్మతో) ఈ పసికూనలకు ఏమాత్రము లోటు లేకుండా చెప్పి నీ బాధ్యతను నెరవేర్చమ్మా! మన జీవితంలో చేయవలసినది ఇంతికన్నా మరేంలేదమ్మా (గాముడుతో) రాముడూ! నీ లా అంతే, నీ కర్తవ్యాన్ని మరచిపోకు...చూడమ్మా జీవితంలో ఇలాంటి ఒడుదుడుకులు ఎన్నో జరుగుతూంటాయ్ కాని మన ఆదర్శాన్ని మరువకు. లంచం అనే పిశాచాన్ని పారద్రోలి ఆదర్శపాఠశాల అనిపించేటట్లు నడిపించమ్మా. నీకు మాత్రం నేను చెప్పేదేముంది తల్లీ... సరే...ఇక వెళ్ళొస్తానమ్మా. బాలలూ వెళ్ళొస్తా (బయలుదేరి రెండు అడుగులు వేయును)

పిల్లలు: మాస్టరుగారు మీరు వెళ్ళడానికి వీలు లేదండి (అని అందరూ బావురుమంటారు.)

ఉపా: (కంటికింట కారు నీరు అద్దుకొని) లేదు బాలలూ వెళ్ళవలసినదే. (ఒక్కొక్కరిని ఓదార్చి) వస్తానమ్మా—ఈ అవినీతి, లంచగొండితనం రూపుమాసిపోయేరోజు రాకపోదమ్మా!

(వెళ్ళిపోతాడు. నేపథ్యంలో పాట)

ఎంతకాలము సేవ జేతునా
తుదకు బ్రతుకు
ఇంతేనా, ఇంతేనా ॥ఎం॥
న్యాయము ధర్మము
అడుగంటిపోయే
దురాశాపరులు
రోజులాయే
లంచగొండుల కాలమాయే ॥ఎంత॥
ఎప్పటికో ఏ
నాటికో న్యాయము
ధర్మము రామరాజ్యాన్ని
పాలనకు మంచియగునో ॥ఎంత॥

(తెర)

బువ్వాల వేళ



— వెల్లటూరి పూర్ణానందశర్మ

రాజ్యం విశ్వర్పువారి
'కృష్ణలీలలు' చిత్రంలో శ్రీరంజని